# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

మంగళవారం 24 06 2025

సంపుటి 1 సంచిక 55

UDYAM / TS-09-0148996


# అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు





తమ అణు కేంద్రాలపై దాడులకు ప్రతీకారంగా అమెరికాకు సర్వశక్తులతో బదులిస్తామని ఇరాన్ (Iran) హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై దాడి చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీ వెల్లడించింది. దోహాలోని యూఎస్ స్థావరంపై 6 మిస్సైళ్లను ప్రయోగించింది. ఈ దాడులను టెహ్రాన్ ధ్రువీకరించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఖతార్ వెల్లడించింది.

## రైతు భరోసా విజయోత్సవ సభ


దశ, హైదరాబాద్: కాంగ్రెస్ సర్కార్ మరో సభకు సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు అందించిన రైతు భరోసాపై.. ప్రభుత్వ విజయాన్ని ప్రజల మధ్య పంచుకునేందుకు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో "రైతు భరోసా విజయోత్సవ సభ" నిర్వహించనున్నట్టు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో →



## 8 భూ సమస్యలపై లక్షలకు పైగా దరఖాస్తులు

### సమస్యల పరిష్కారానికి ఆగస్టు 15 డెడ్ లైన్



దశ, హైదరాబాద్: రాష్ట్రంలో తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ముగిశాయి. భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. 3 దశల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి ఆగస్టు 15వ తేదీని డెడ్ లైన్ గా నిర్ణయించారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు భారీగా వెల్లువెత్తాయి. కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి వచ్చాక తెలంగాణ సర్కార్... చేపట్టిన మూడు విడతల సదస్సుల్లో 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు మండలాల్లో ముందుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆ తర్వాత రెండో దశ కింద మరో 28 మండలాల్లో దరఖాస్తులను స్వీకరించారు. మూడో విడతగా మిగిలిన మండలాల్లో నిర్వహించారు.

### రెవెన్యూ సదస్సులు వివరాలు.

ఏప్రిల్ 14వ తేదీన భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకువచ్చారు. మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు అందాయి. ఆ తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు అందాయి. సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షలకుపైగా

..మిగతా 2వ పేజీలో →

...: దశ, హైదరాబాద్ :...



## మహంకాళీ బోనాలకు ఆహ్వానం..

- సీఎం రేవంత్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రులు, అర్చకులు

మంత్రులు సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సోమవారం సీఎం రేవంత్‌ను కలిసి శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. జూలై 13న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాలు జరగనున్నాయి.

...: దశ, సూర్యాపేట :...



## పారదర్శకంగా పని చేయాలి...

- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్న ఎస్పి కె.నరసింహ

సమాజంలో పోలీస్ యూనిఫాం కు ప్రత్యేకత ఉన్నదని , పోలీస్ యూనిఫాం ధరించిన వారిని ప్రజలు గమనిస్తారని, సిబ్బంది క్రమశిక్షణ తో ఉండి ప్రజలను, పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులను, ఫిర్యాదుదారులను గౌరవిస్తూ గర్వంగా పని చేయాలని ఎస్పి కె.నరసింహ సూచించారు. పోలీసు పని విభాగాల నిర్వహణలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం లో పోలీసు స్టేషన్ రిసెప్షన్ సెంటర్, ఫిర్యాదుల నిర్వహణ సిబ్బందికి, పోలీస్ స్టేషన్ నిర్వహణ సెక్షన్ ఇంచార్జీ సిబ్బందికి విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధనపు ఎస్పీ రవిందర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## బిజెపి ఎంపి రఘునందన్‌రావుకు బెదిరింపు కాల్



దశ, హైదరాబాద్: బిజెపి ఎంపి రఘునందన్‌రావుకు బెదిరింపు కాల్ వచ్చింది. ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ పీపుల్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. ఈ ఫోన్ కాల్‌ను రఘునందన్‌రావు పిఏ ఎత్తాడు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఆగంతకుడు చెప్పాడు. దమ్ముంటే కాపాడుకోండని రఘునందన్‌ను అతడు బెదిరించాడు.మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపి రఘునందన్ పాల్గొన్నారు. ఈ సమయంలోనే ఆయనకు బెదిరింపు కాల్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డిజిపి జితేందర్, సంగారెడ్డి ఎస్పి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.



## బాలిక నగ్న వీడియోలు షేర్ చేసిన బాలుడు


దశ, అదిలాబాద్: అదిలాబాద్లో దారుణం జరిగింది. ఒక మైనర్ బాలుడు మరో మైనర్ బాలిక న్యూడ్ వీడియోలు రికార్డు చేసి స్నేహితులకు షేర్ చేసాడు. స్నేహం పేరుతో మాయ మాటలు చెప్పి, బాలికను బెదిరించి వీడియోలు రికార్డు చేశాడు. అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన బాలుడు సామాజిక మాధ్యమం ద్వారా ఒక బాలికకు దగ్గరయ్యాడు. తనకు నగ్నంగా వీడియో కాల్ చేయాలని, లేకపోతే చాట్ మొత్తం ఆమె తల్లిదండ్రులకు చూపిస్తానని బాలికను బెదిరించాడు. దీంతో భయపడిన బాలిక నగ్నంగా వీడియో కాల్ చేయగా, రికార్డు చేసి స్నేహితులకు పంపాడు. కొంత కాలంగా శారీరకంగా, మానసికంగా వేధించడంతో బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు, పోలీసులు ఇద్దరు మైనర్లు, వంశీకృష్ణ, పవర్ తరుణ్, గుండల్వార్ వరుణ్, కారడ్ సుధీర్, ముర్కుటే విఠల్, సాబ్లె బాలవంత్ సింగ్ లపై పోక్సో కేసు నమోదు చేశారు.

## గొర్రెలతో గాంధీభవన్లో నిరసన




దశ, హైదరాబాద్: తెలంగాణలోని గాంధీ భవన్ మరోసారి వినూత్న నిరసనకు వేదిక అయింది. యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని చెబుతూ ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఆందోళన బాటపట్టారు. గొర్రెలు, మేకలను గాంధీ భవన్ ఎదుట మేపుతూ తమ డిమాండ్లు పరిష్కరించాలని నినదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని యాదవ సంఘాలు నినదించాయి. మంత్రిపదవి ఇవ్వలేదని ఆక్షేపించాయి. గొర్రెలు, మేకలకు మందులు కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఏడాదిన్నర దాటిందని ఇంకా న్యాయం చేయలేదని వాపోయారు. మొన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా తగిన న్యాయం చేయలేదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమలు గాంధీ భవన్‌లో నిరసన తెలియచేశారని సెటైర్లు వేశారు.

## డ్రగ్స్ కేసులో హీరో శ్రీరామ్ అరెస్ట్



దశ,చెన్నై: సినిమా ఇండస్ట్రీలలో తాజా డ్రగ్స్ కేసు హాట్ టాపిక్ అయ్యింది. తెలుగు, తమిళ్... రెండు భాషల్లోనూ పలు సినిమాల్లో హీరోగా నటించిన శ్రీరామ్ అలియాస్ శ్రీకాంత్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యారు. ఇందులో మాజీ రాజకీయ నాయకుడి పేరు కూడా తెరపైకి వచ్చింది. రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి, రక్త నమూనాలు సేకరించారు.మాజీ ఐఏడీఎంకే కార్యనిర్వాహకుడు ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొన్నట్లు చెన్నై పోలీసుల నుంచి బయటకు వచ్చిన ప్రాథమిక సమాచారం. ప్రసాద్ సహా మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వాళ్ల నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొన్నారట. ప్రసాద్, మరో ఇద్దరు ఇచ్చిన సమాచారంతో అరెస్ట్ చేసి హీరోని విచారిస్తున్నారు.

## రైతు సదస్సు వీక్షణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి కలెక్టర్ జితేష్ పాటిల్



దశ, భద్రాద్రి కొత్తగూడెం: రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని.. కార్యక్రమాన్ని జిల్లాలోని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.





## రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి

దశ, సూర్యాపేట

డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ గారు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తిత్వం కలవారని , స్వాతంత్ర్యానంతర భారత రాజకీయం లో విలక్షణ మార్గాన్ని ఎంచుకుని దేశ సమగ్రత, ఏకత్వం కోసం నిరంతరంగా కృషి చేశారనీ బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి కొనియాడారు. సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రాంచంద్రయ్య తో కలిసి నివాళులు అర్పించారు. బలిదానాన్ని స్మరించుకుంటూ, ఈ బలిదాన్ దివస్‌ను నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణకు సూచకంగా మొక్కలు పంపిణీ చేయడం ఎంతో ప్రాముఖ్యత కలిగినదిగా భావిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై డా. శ్యామాజీ గారి త్యాగాలను పునఃస్మరించుకోవాలని అన్నారు.

### మొక్కలు పంపిణీ చేపట్టిన నాయకులు

అనంతరం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర శకుంతల ఆధ్వర్యంలో, స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బూర మల్సూర్ గౌడ్, జల్లా జనార్ధన్, జుట్టుకొండ సత్యనారాయణ, చల్లమల నరసింహ, రుక్మారావు, మన్మథరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, మహేష్, లింగారెడ్డి, కాషయ్య, ఫణినాయుడు, రవి, తాళ్ల నరేందర్ రెడ్డి, శోభారెడ్డి, మౌనిక, దాసరివెంకన్న, బైరు విజయ్ కృష్ణ, వర్మ, గణేష్ తదితరులు పాల్గొన్నారు .

దశ
నిజం.. నిర్భయంగా..

02
మంగళవారం
24-6-2025
WWW.
DASHANEWS
.COM



## సమస్యల పరిష్కారం కొరకే ప్రజావాణి

❖ అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పక్షుల జాడేది!

ఏందో ఈ విడ్డురం, మార్పు
పొద్దునే కోడి కూస్తలేదు
కాకి అరుస్తలేదు
ఊరుపిచ్చుకలు కనబడుటలేదు

తెల తెల వారుచుండంగా
కోడి కొక్కోరోకో అని నిద్ర
లేపుతుండే,
చెట్ల మీద కాకుల అలజడి ఉంటుండే
ఆకాశములో పక్షులు విహరిస్తుండే

ఉదయాన్నే ఇంటి ఆవరణలో
బియ్యం గింజలకొరకు కోడి
అన్నం మెతుకులకు కాకి,
ఊరుపిచ్చుకల గుంపు కనబడుతుండే

చెట్లపైన బురుక పిట్టలు
నీటి మీద కొంగలు
ఈదుతు బాతులు, కముజులు
గువ్వల అరుపులు లేకపోయే

వలస పక్షులు
వంటరి చిలుక, గోరెంకలు
సీతాకొక చిలుకలు
జాడే కరువైంది

ఆకాశములో గద్దలు
అడవి మాటున రాబంధువులు, కోళ్లు
గుడ్ల గూబలు, ప్రకృతిలో పరవశించే
నెమళ్ళు కనుమరుగయ్యే పరిస్థితి

కారణం, కాలుష్యమే కావచ్చు
అది, వాయువు, నీరు,శబ్దము,
అగ్ని మంటలు, కరువు అన్ని
పక్షులను పారదోలుచున్నాయి
పర్యావరణ సమతుల్యాన్ని
దెబ్బతీస్తున్నాయి

పక్షులతో ఎన్నో ఉపయోగాలున్నాయి
అడవి పెరగటానికి,తద్వారా
వానలు కురవడానికి
మనసు ప్రశాంతతకు, ప్రకృతి
సోయగాలకు

పక్షులను కాపాడుకోవాలి
అటవి సంపదను పెంచుకోవాలి
పర్యావరణాన్ని, సకల సంపదలను
రక్షించుకోవాలి
ప్రజలుగా మన కర్తవ్యాన్ని గుర్తించాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# ఆలయాభివృద్ధికి కృషి చేయాలి

❖ టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

❖ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ధర్మకర్తగా ముద్ద రాజేశ్వరి ప్రమాణ స్వీకారం



**దశ, ఎల్బీనగర్ :** పురాతన చరిత్ర కలిగిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ నూతన ధర్మకర్తగా చంపాపేటలోని దుర్గాభవాని నగర్ కాలనీకి చెందిన ముద్ద రాజేశ్వరి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ధర్మకర్తగా ఎంపికైన మోరిశెట్టి శ్రీనివాస్ మృతి చెందడంతో ఆయన స్థానంలో రాజేశ్వరిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వుల జారీ చేశారు. ఈ మేరకు సోమవారం ఆలయంలో రాజేశ్వరితో అలయ ఈవో లావణ్య, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ సమక్షములో దేవాదాయ శాఖ పరిశీలకుడు సీహెచ్ ప్రణీత్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ... ధ్యానాంజనేయ ఆలయాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానన్నారు. అనంతరం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ... ఆలయ ధర్మకర్తలు ఐక్యంగా కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయా భివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మకర్త రాజేశ్వరి హన్మంతరావుతో పాటు ఆమె కుమారులు మీర్ పేట కార్పొరేటర్ ముద్ద పవన్, ఆలయ మాజీ ధర్మకర్త కల్యాణ్, ఈవో లావణ్య, ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు ప్రవీణ్ గౌడ్, నారాయణ, దుర్గారెడ్డి, కిరణ్, పూల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, కవిత, నరేశ్, సంతోష్, సింగంశెట్టి శ్రీనివాస్, నాయకులు జయంత్, నవదీప్, సురేందర్ రెడ్డి, అరవింద్, చందు, సుచిత్, సాయిప్రకాశ్, సందీప్, వికాస్, సతీశ్ యాదవ్, శ్రీకాంత్, ఆలయ సిబ్బంది రమాదేవి వెంకటయ్య, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం




**ఎల్బీనగర్, జూన్ 23:** వనస్థలిపురం డివిజన్ లోని శ్రీనివాసపురం కాలనీలో సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. శ్రీనివాసపురం కాలనీలో రూ, 54 లక్షలతో రోడ్ నెంబర్ 6, 8, 9లో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ నాయకులు లక్ష్మీనారాయణ, మధుగౌడ్, బాల్ రెడ్డి, వేణు, చిన్నయాదవ్, వెంకటరమణ కాలనీ ప్రెసిడెంట్ నవీన్, క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరేందర్ రెడ్డి, నాగార్జున కాలనీ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, మల్లికార్జున నగర్ ప్రెసిడెంట్ నిరంజన్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీసు కళాబృందం అవగాహన



**దశ, సూర్యాపేట:** జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీసు కళాబృందం జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సూర్యాపేట పట్టణ కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్ వద్ద గృహ నిర్మాణ కూలీలకు మాదకద్రవ్యాల మత్తు వల్ల జరిగే అనర్థాలు వాటి దుష్ప్రభావం గురించి పోలీస్ కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో అవగాహన కల్పించారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఆటో డ్రైవర్లకు వీటి గురించి అవగాహన కల్పించారు. మన సమాజం నుండి డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రజలకు వివరించారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



❖కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**దశ భద్రాద్రి కొత్తగూడెం:** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను తక్షణమే మంజూరు చేయాలని కొత్తగూడెం కార్పొరేషన్ లో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు.

సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

ఈ నిరసన ధర్నాలో మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, పల్లపు రాజు, మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, మునీర్, హుస్సేన్, ఎస్సీ సెల్ రామిళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, అజ్మీరా విజయ్, రాజ మల్లయ్య, షమ్మీ, మొయినుద్దీన్, సూరి, అశోక్, నగేష్, బాబు జానీ, నాగ రాజు, మజీద్, అన్వర్ ఖాజా, తుంగ కనకయ్య, ఆర్ శ్రీనివాస్, వెంకట రమణ, రమేష్, శ్రీదేవి, శైలజ, కోమల, శ్రీనిజ, సుందర్ పాసి, టింకు, సోనీ పాసి, సౌజన్య, ఆశ, మాధవి, స్వర్ణ, లక్ష్మి, కమల, విజయ, జి.విజయ, సుహాని, మహేశ్వరి, రమణ, శ్రావణ్, నసీమా, మహబూబ్, షేక్ బాజీ, షేక్ బిబి, సత్యవతి, ఖంరుణ్నిసా, షణ్ముఖ, సిద్దు, బన్ను, అమన్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు

మొదటి పేజీ తరువాయి..

దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు అందాయి. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను పంపిణీ చేశారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేశారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు

## రైతు భరోసా విజయోత్సవ సభ

మొదటి పేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పాల్గొననున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రైతుభరోసా లబ్ధిదారులు హాజరుకాబోతున్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల మేర నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. సభ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూసేందుకు విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సంబంధిత శాఖల అధికారులతో కలిసి స్పష్టమైన సూచనలు చేసినట్టు మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.




# కరెంట్ కష్టాలు తీరేది ఎన్నడూ..?

❖ చెవిలో పూలు ప్లకార్డులతో వినూత్న నిరసన

దశ, భద్రాద్రి కొత్తగూడెం: నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్తు కోతలను నివారించాలని యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని భజన మందిరం ఎదురుగా గల విద్యుత్ డివిజన్ ఇంజనీరు కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి చెవిలో పూలు చేతిలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 20 సార్లకు పైగా అప్రకటిత విద్యుత్తు కోతలు విధిస్తున్నారని గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్తు అధికారులు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విద్యుత్తు కోతలను నివారించాలని లేని యెడల భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వీరు నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, తడికమల్ల దిలీప్, సంజీవ్, బరిగడి అచ్చయ్య, శరత్, దనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రతి ఒక్కరి హక్కు..

❖ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్




**దశ, షాద్ నగర్:** విద్య ప్రతి ఒక్కరి హక్కు అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ అన్నారు. ఈనెల 27 నుంచి కేరళ రాష్ట్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మాహ సభలను విజయవంతం చేయాలని కోరారు . సోమవారం ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ప్రజా సంఘాల ఆఫీస్ దగ్గర జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్ విడుదల చేశారు . ఎస్ఎఫ్ఐ యొక్క సింద్ధాంతాలు మొదటిది విద్యా అనేది ప్రతి ఒక్కరి హక్కు.. అన్ని వర్గాల విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన మరియు అణగారిన వర్గాలకు, నాణ్యమైన , సరసమైన విద్య అందుబాటులో ఉండాలని నమ్ముతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షా, కార్యదర్శులు సుమయిర్, జి. శివ శంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు అదిల్,మొహమ్మద్ హాజీ, నితిన్ కుమార్, రాకేష్, సిద్ధు, జాఫర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగిస్తున్న శ్రమ దోపిడీని అరికట్టాలి

❖ పి ఆర్ పి ఏస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి



**దశ, నల్గొండ :** నల్లగొండ జిల్లాలోని వివిధ పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యాన్ని నివారించడంతో పాటు, యాజమాన్యాలు చేస్తున్న శ్రమ దోపిడిని అరికట్టాలని ప్రజా పోరాట సమితి జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. నల్లగొండ జిల్లాలోని సిమ్లెస్ ఆయిల్ ట్యూబులర్, ఆగ్రో మరియు సాల్వెంట్, ఫార్మాస్యూటికల్, ఎక్స్ప్లోజీవ్స్, స్పాంజ్ అండ్ ఐరన్ కంపెనీలు వెదజల్లుతున్న వాయు ద్రవ ఘన కాలుష్యాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగిళ్ల యాదయ్య, పన్నాల లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బర్రె సంజీవ, ఉయ్యాల లింగస్వామి గౌడ్, బైరు వెంకన్నగౌడ్ పాల్గొన్నారు .

## అవసరానికి ఆదుకుంటే మనిషి జీవితానికి సార్థకత

❖ లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ మెంబర్ గడ్డం వెంకటేశ్ గౌడ్




**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** అవసరానికి ఆదుకుంటే మనిషి జీవితానికి సార్థకతవుంటుందని లయన్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్రతినిధి గడ్డం వెంకటేశ్ గౌడ్ అన్నారు. మజీద్‌పూర్ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల అవసరాల దృష్టిలో పెట్టుకుని టై-బెల్టులు, ఆఫీస్ చైర్స్, ప్రథమ చికిత్స అవసరమైన మెడికల్ కిట్లను సోమవారం అందజేశారు. అనంతరం గడ్డం వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ఏదైనా అవసరం ఉన్నవారికి చేయూతనిచ్చి ఆదుకుంటేనే మనిషి జీవితం సార్థకమవుతుందన్నారు. సొంత గ్రామానికి ఏదైనా చేయాలని మంచి సంకల్పంతో కూల్, హాట్ వాటర్ ఫిల్టర్‌ను అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వి.కృష్ణ ప్రసాద్, ప్రెసిడెంట్ జయదేవరావు, సభ్యుడు ఆర్ వి రాజు, కృష్ణారెడ్డి, హెచ్‌ఎం వి.విజయ్ భాస్కర్‌రెడ్డి, మహేష్, గడ్డం వెంకటేశ్, మేడిపల్లి నర్సింహా, జి.బాలయ్య గౌడ్, యం. కరుణాకర్, అనిల్, శ్రీశైలం, తల్లిదండ్రులు తాళ్ల వెంకటేష్, ఎడ్ల మహేందర్, విద్యార్థులు, టీచర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.